# పెళ్ళిచూపులు

టేబిల్ మీద ఉన్న ఫైలు చూస్తున్నా డన్న మాటే కానీ సుందరం మనసు మనసులో లేదు. అతని ఆలోచనలన్నీ సుహాసిని మీదే ఉన్నాయి. కనులముందు పదే పదే ఆమె రూపమే కదులుతూంది.

ఫైల్లో నుంచి తల ఎత్తి ఒక్కసారి తనచుట్టూ ఉన్న తోటి ఉద్యోగుల వైపు చూశాడు. అందరూ ఎవరి పనుల్లో వాళ్ళు మునిగి పోయివున్నారు అతను దృష్టిని మరలించి కిటికీనించి రోడ్డు మీదికి చూశాడు రోడ్డు వారగా ఉన్న బస్ స్టాపు దగ్గర ఒక ఆమె నిలబడిఉంది ఆమెను చూడగానే అప్రయత్నంగా సుందరం ముఖం విప్పారింది. ఆమె దాదాపు సుహాసినీ లాగానే కనుపించింది.

ఆ క్రితం రోజు సాయంత్రమే సుందరం, అతని తల్లి కలిసి పెళ్ళి చూపులు చూడటానికి ఆ వూళ్ళోనే మరొక వీధిలో ఉంటున్న ఒకరి ఇంటికి వెళ్ళారు. పెళ్ళి కూతురు పేరు సుహాసిని. ఆమెకు తండ్రి లేదు. తల్లి ఉంది.

పెళ్ళి చూపులు మొదలయ్యాయి. సుహాసిని వచ్చి సుందరం ఎదురుగా కూర్చున్నది. మొదటి చూపులోనే ఆమె సుందరం మనసును దోచుకున్నది ఆమె అందంగా ఉంది. మంచి ఎత్తు, ఎత్తుకు తగినలావు, పొడుగాటి జడ, పొందికగా ఉంది.

సుహాసినిలో ఎలాంటి లోపము సుందరానికి కనుపించలేదు. ఆమె ఇంటర్ పాసయింది. ప్రస్తుతం ఒక ప్రయివేట్ కంపెనీలో టైపిస్ట్‌గా ఉద్యోగం చేస్తూంది. అతనికే కాకుండా అతని తల్లికి కూడా సుహాసిని బాగానే నచ్చింది. ఆమె సుహాసినిని కొన్ని ప్రశ్నలు అడిగింది. సుహాసిని అన్నింటికి చిరునవ్వుతో జవాబు లిచ్చింది. సుహాసిని గొంతు కూడా బాగానే ఉందనుకున్నారు తల్లీ, కొడుకూ.

రెండు గంటల తరవాత పెళ్ళి చూపులు ముగిశాయి. సుహాసిని లోపలికి వెళ్ళబోతూ ఒక్కసారి సుందరం కళ్ళలోకి చిలిపిగా చూసి వెళ్ళిపోయింది అతనికి ఆ చూపులో నరనరాల్లోనూ విద్యుత్తు ప్రవహించి నట్టనిపించింది

బయటికి వస్తూ ఏ విషయం రెండు, మూడు రోజుల్లో కబురు చేస్తానన్నది సుందరం తల్లి సుహాసిని తల్లితో.

సరేనన్నదామె.

ఇద్దరూ ఇంటికి వచ్చారు

ఇంట్లోకి వచ్చిన తరవాత– "నాకు ఆ అమ్మాయి నచ్చిందమ్మా కట్నం విషయంలో మనకు పట్టింపు లేదుకదా? మనకు ఇష్టమే నని రేపు కబురు చెయ్యవచ్చును గదా?" అన్నాడు సుందరం తల్లితో.

ఆమె నవ్వి కొడుకుతో –"పిచ్చివాడా! అమ్మాయి అందంగా ఉండగానే సరిపోయిందా? గుణం కూడా చూసుకోవాలి అందులోనూ ఉద్యోగం చేస్తున్న అమ్మాయి. మనం ఆ అమ్మాయి గురించి బాగా విచారించి చేసుకోవాలి. ఆమె పనిచేసే కంపెనీలో నీకు తెలిసిన వాళ్ళెవరయినా ఉంటే అమ్మాయి గురించి అడిగి చూడు" అన్నది

సుందరం మాట్లాడలేదు. నిజానికి తల్లి ఆలోచన అతనికి నచ్చలేదు. సుహాసిని క్యారెక్టర్ గురించి ఎంక్వయిరీ చెయ్యటం చాలా నీచమయిన పనిలా తోచింది ఉద్యోగం చేస్తున్న అమ్మాయి అయితే గుణం మంచిది కాకుండా ఉండాలని లేదుకదా అనుకున్నాడు. అయినా, అతనికి అరా తీయక తప్పలేదు. లేకపోతే తల్లి వూరుకోదు. ఇలా అనుకొని ఆమె పనిచేసే కంపెనీలో తన స్నేహితు లెవరయినా పని చేస్తున్నారేమో గుర్తు చేసుకున్నాడు సుందరం. అతనికి హనుమంతరావు గుర్తుకు వచ్చాడు. అతనికి ఆరు నెలల క్రితమే ఆ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఆ మరురోజు సాయంత్రమే అతన్ని కలవాలనుకున్నాడు సుందరం. ఆ రాత్రి అతనికి నిద్ర పట్టలేదు. అతని గుండె నిండా సుహాసిని. తన భార్య అయినట్టుగానే కలలు కన్నాడు సుందరం ఎప్పటికో తెల్లవారు జాముకు నిద్రపోయాడు.

తెల్లవారిన తరవాత సుందరం రోజుకంటే ఉత్సాహంగా ఉన్నాడు. ఈ



పైలాప్ర బాలకేశవులు

రోజు ఈ ఎంక్వయిరి పూర్తి అయితే త్వరలో సుహాసినిని తన భార్యను చేసుకోవచ్చు ననుకున్నాడు. సుహాసిని గురించిన ఆలోచనలతోనే ఆఫీసుకు వచ్చాడు

వేగంగా వచ్చి హోటలు ముందు ఆగిన బస్సు చూడగానే సుందరం ఆలోచనలు

చెదిరిపోయాయి సుహాసినిలా ఉన్న ఆ అమ్మాయి బస్సులో ఎక్కింది. వెంటనే వెళ్ళిపోయింది బస్సు

ఒకసారి చేతికి ఉన్న వాచీ కేసి చూసుకున్నాడు సుందరం లంచ్‌కి ఇంకో ఇరవై నిమిషాలు వ్యవధి ఉంది. అతనికి సుహాసిని గురించి తెలుసుకోవటానికి సాయంత్రం వరకు ఆఫీసులోనే ఉండాలనుకుంటే విసుగనిపించింది అతనికి అప్పటి కప్పుడే ఆమె గురించి ఫార్మల్‌గా తెలుసుకుంటే సగం భారం తీరినట్లుంటుం దనిపించింది. తనకు సుహాసిని గురించి ఇన్ఫర్మేషనిచ్చే హనుమంతరావును కలవాలంటే అతని ఇంటికి వెళ్ళవలసిందే. అతని ఇల్లు చాలాదూరం తీరా వెళ్ళితే ఉంటాడో ఉండడో? లంచ్ టైములో అయితే ఆఫీసులోనే కలుసుకోవచ్చు ఆఫీసు అక్కడికి దగ్గరే అందుకని సుందరం పెర్మిషన్ తీసుకుని ఆఫీసు నుంచి బయటికి వచ్చాడు రోడ్డు మీదికి రాగానే అతనికి బస్సు స్టాపు దగ్గర ఆగి ఉన్న రిక్షా కనుపించింది అతను దానిలో ఎక్కి అడ్రసు చెప్పాడు కదిలింది రిక్షా

ప్యాంటు జేబులోంచి సిగరెట్టు ప్యాక్ బయటికి తీసి. ఒక సిగరెట్టు ముట్టించాడు సుందరం నున్నగా ఉన్న తారు రోడ్డు మీద వాలు గాలిలో రివ్వున దూసుకు పోతోంది రిక్షా సుందరం గుండెలో సన్నగా అలజడి మొదలయింది సుహాసిని గురించి హనుమంతరావు ఏమని చెబు తాడో? నిజానికి ఆమె ప్రవర్తన ఎటువంటిదో? ఏమో? ఎలా తెలుస్తుంది? పావు గంట తరవాత అదురుతున్న గుండెను అదుపులో ఉంచుకుంటూ ఆ ఆఫీసు ముందు దిగాడు రిక్షావాడికి డబ్బులిచ్చి లోపలకు నడిచాడు అప్పుడే ఆఫీసులో నించి ఉద్యోగులు బయటికి వచ్చి క్యాంటీన్ వైపు వెళుతున్నారు వాళ్ళలో సుందరానికి హనుమంతరావు కనుపించలేదు నిముషం తర్వాత ఒక్కడే వస్తూ కనిపించాడు హనుమంతరావు అతను సుందరంను చూడగానే నవ్వుతూ విష్ చేశాడు

ఏం గురూ, ఇలా వచ్చావ్? ఏమిటి కథ?"


"ఒక చిన్న ఇన్ఫర్మేషన్ కావాలి చెప్పాడు సుందరం

"క్యాంటీన్‌కు వెళ్ళి మాట్లాడుకుందాం పద" అని ఆ వైపు నడిచాడు

ఇద్దరూ క్యాంటీన్‌లోకి వెళ్ళి ఒక మూలగా ఎదురెదురుగా కూర్చున్నారు

హనుమంతరావు ఏవో పదార్థాలకు ఆర్డరిచ్చాడు క్యాంటీనంతా కోలాహలంగా ఉంది

"ఇంతకూ నీకు దేని గురించి ఇన్ఫర్మేషన్ కావాలి, బాయ్?" అడిగాడు హనుమంతరావు బల్ల మీదికి వంగి



"మీ ఆఫీసులో పనిచేస్తున్న సుహాసిని గురించి"

"సుహాసిని గురించా?"

"అవును"

"లైన్‌లోకి వస్తున్నావా?" నవ్వుతూ అడిగాడు హనుమంతరావు

"అదేంలేదు ఆమె ఎలాంటిదో తెలియాలి"

హనుమంతరావు ఏదో అనబోయేంతలో సర్వరు పదార్థాలను వారి ముందు ఉంచి వెళ్ళిపోయాడు.

ఇంతకూ అసలు విషయం చెప్పలేదు నువ్వు" అంటూ అడిగాడు హనుమంతరావు

"నాస్నేహితుడు ఒకతను ఆమెను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాడు ఆమె ఇక్కడ పని చేస్తోందని తెలిసింది అతనికి ఈ ఆఫీసులో తెలిసిన వాళ్ళు ఎవ్వరూ లేరు నన్నడిగితే నువ్వు తెలుసునని చెప్పాను వెంటనే నన్ను ఆమె గురించి తెలుసుకు రమ్మని పంపించాడు ఇదీ విషయం" అన్నాడు

హనుమంతరావు రెండు నిమిషాల తరవాత- తను నీకు మంచి ఫ్రెండా?" అని అడిగాడు

తల వూపాడు సుందరం కావాలనే హనుమంతరావుకు అలా చెప్పాడు

ఉన్న విషయం ఉన్నట్టుగా చ అతను బాధపడతు గదా" ... అడిగాడు

## పెళ్ళి చూపులు

'బాధపడేదేముంది' ఆమె కాపాత్రె ఇంకొకరు' అన్నాడు మెల్లగా అతనిలో అప్పుడే ఏదో అనుమానం పొడచూపింది

సుందరం అలా అనగానే- "అయితే, అతన్ని ఈ సంబంధం వదులుకోమని చెప్పు అన్నాడు హనుమంతరావు

వదులుక్కోమనా?!"

"అవును సుహాసిని మంచిదికాదు మా ఆఫీసర్‌కూ, దానికీ లావాదేవీలు ఉన్నాయి / ఈ విషయం అందరికీ తెలుసు అసలు ఈ ఉద్యోగం దానికి ఎట్లా వచ్చిందనుకున్నావ్? వాడే ఇచ్చాడు వాడొక్కడితోనే కాదు ఇంకో ఇద్దరితో కూడా సుహాసినికి చాలా గట్టి సంబంధాలు ఉన్నాయి దానికి వచ్చే జీతంతో అది ఫ్యామిలీని పోషిస్తోందనుకుంటున్నావా' తల ఒక చెయ్యి వేసి ముందుకు నెట్టుతున్నారు మి స్నేహితుణ్ణి ఈ సంబంధం గురించి మరచిపొమ్మని చెప్పు ఏమయినా నన్ను కలుసుకోవటం మంచిదే అయింది" అన్నాడు హనుమంతరావు, సీరియస్‌గా.

విస్తుపోయాడు సుందరం. అతనికి మతిపోయినట్టనిపించింది. ఒక్క క్షణం అతనికి ఏమీ అర్థం కాలేదు అతని అంచనాలన్నీ తలకిందులయినాయి సుహాసిని మంచిది కాదా? ఆఫీసర్‌తో ఆమెకు సంబంధం వుందా? ఇంకో ఇద్దరితో కూడా ఆమెకు సంబంధాలు ఉన్నాయా? ఇది నిజమా?

"ఏమిటో హనుమంతరావుగారు సీరియస్‌గా మాట్లాడుతున్నారు?' అంటూ వచ్చి అతని పక్కనే కూర్చున్నాడు మరొక ఉద్యోగి

సుందరం ఎందుకోసం వచ్చింది, తను ఏమి చెప్పిందీ అంతా చెప్పాడు హనుమంతరావు

"సుహాసినా?! అది పెద్దకాటా, సార్ దాన్నెవడండీ పెళ్ళి చేసుకొనేది? కాటాకు పెళ్ళా?" పెద్దగా నవ్వాడతను

నిజంగానే సుందరంకు తల తిరిగి పోయింది ఇక నిమిషం కూడా అక్కడ కూర్చో బుద్ధి కాలేదు. ఒకసారి వాచీకేసి చూసుకొని, "ఇక నే వెళతాను ఆఫీసు టైమవుతూంది ఈ విషయాలన్నీ మా ఫ్రెండ్‌తో చెబుతాను థాంక్స్!" అని లేచి నిలుచున్నాడు

"నాకు తెలిసిన విషయం నేను చెప్పాను మీ ఫ్రెండ్‌కు సుహాసినిని చేసుకోవద్దని చెప్పు" మరొకసారి హెచ్చరిక చేశాడు హనుమంతరావు

తల ఊపుకుంటూ, కాళ్ళీడ్చుకుంటూ బయటికి వచ్చాడు సుందరం

మనసంతా అదోకలా అయిపోయింది తను సుహాసిని మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు ఆమెను తన భార్యగా వూహించుకుని ఎన్నో కలలు కన్నాడు. చివరికి ఇలా జరిగిందేమిటి? ఇంకా నయం' తను గుడ్డిగా పెళ్ళికి ఒప్పుకోలేదు- అనుకున్నాడు ఆఫీసుకు వెళ్ళ బుద్ధి కాలేదు రిక్షా ఎక్కి తన ఇంటి అడ్రెసు చెప్పాడు సుందరం

★ ★ ★

నెల రోజులు గడిచాయి.

ఒక రోజు లంచ్ అవర్‌లో సుందరం మరి కొందరు ఉద్యోగులు వాళ్ళ ఆఫీసు కాంటీన్‌లో మాట్లాడుకుంటున్నారు. వాళ్ళలా మాట్లాడుకుంటున్నప్పుడు సుందరం కోలీగ్ శివరావు ఒక ముప్ఫై ఏళ్ళతన్ని వెంట తీసుకువచ్చాడు

రండి శివరావుగారూ. ఎవరో అతిథిని తీసుకువచ్చారే?" అన్నాడు ఒక ఉద్యోగి

శివరావు నవ్వుతూ తను తీసుకువచ్చిన



అతన్ని వారందరికీ పరిచయం చేశాడు

అతని పేరు గౌతమ్‌ప్రసాద్ ఒక బ్యాంకులో పని చేస్తున్నాడు ఇంకా పెళ్ళి కాలేదు

ఇంతకూ ఇతను వచ్చిన పనేమిటో చెబుతాను ఇరవై రోజుల క్రితం మన సెక్షన్‌లో టైపిస్టుగా వచ్చిన రాజేశ్వరిని ఇతడు పెళ్ళి చేసుకోవాలనుకుంటు న్నాడు ఆమె గురించి తెలుసుకోవాలని వచ్చాడు అందరికీ చెప్పాడు శివరావు

వెంటనే సుందరం కనుల ముందు సుహాసిని రూపం కదిలింది తను ఆమెను పెళ్ళి చేసుకోవాలని కోరుకోవటం తన్ని కోరిక మీద ఆమె ప్రవర్తన గురించి చేసిన ప్రచారం అన్నీ గుర్తు వచ్చాయి ఎవరో మాట్లాడటంతో అతని ఆలోచనలు చెదిరిపోయాయి

గౌతమ్‌ప్రసాద్‌గారూ! చెయ్యి అబద్ధాలాడి ఒకమారైనా పెళ్ళి చెయ్యమన్నారు నిజమే కానీ మీరు శివరావుగారి స్నేహితులు అంటే మాకు స్నేహితులే కదా? అటువంటి మీకు ఘోరమైన అన్యాయం జరగబోతూంటే చూస్తూ ఎలా వూరుకోగలం చెప్పండి? దయచేసి మీరు రాజేశ్వరిని గురించి ఆలోచించటమే మానుకొని ఆమెను మరచిపోండి అన్నాడు ఒక క్లర్కు ప్రార్థిస్తున్నట్టుగా

ఎందుకలా అంటున్నారు? ఏమీ అర్థంకాకపోవడంతో అడిగాడు గౌతమ్ ప్రసాద్

ఎందుకేమిటి సార్? రాజేశ్వరి గురించి ఈ ఆఫీసులో అటెండరు మొదలు ఆఫీసరు వరకు ఎవర్ని అడిగినా చెబుతారు ఆమె ఎలాంటిదో? అదొక పెద్ద పాండు మేనేజరుతో విపరీతంగా తిరుగుతూంది వాడే దాన్ని ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు అలాంటి మనిషిని మీరు చేసుకుంటారా? వద్దు సార్, వద్దు ఆంధ్రదేశంలో అందమైన అమ్మాయిలకు కొరతలేదు మరో ఎవరినయినా చేసుకోండి అన్నాడు తను మళ్ళీ శ్రేయోభిలాషిలా

అతని మాటలు వినగానే సుందరంకు ఎవరో కొండాతో ఎవరో ముఖం కొట్టినట్టని పించింది ఇతనేమిటి రాజేశ్వరి గురించి

## ఉత్తమ నటీనటులు విజయశాంతి, రాజశేఖర్

1990 సంవత్సరానికి ఉత్తమ నటీనటులుగా విజయశాంతి, రాజశేఖర్ ఎన్నికయ్యారు గత ఏడాది విడుదలయిన చిత్రాలకు, నటీనటులకు, సాంకేతిక వర్గానికి ఆర్ట్ అకాడమీ అవార్డులు ప్రకటించింది



'రౌడీయిజం నశించాలి' చిత్రంలో నటనకు గుర్తింపుగా రాజశేఖర్‌ను



ఉత్తమ నటుడిగాను, 'కర్తవ్యం' చిత్రంలో నటించిన విజయశాంతిని ఉత్తమ నటిగాను అకాడమీ ప్రకటించింది 'మనసు-మమత' దర్శకుడు మౌళికి ఉత్తమ దర్శకుడి అవార్డు లభించింది ఉత్తమ సంగీత దర్శకుడుగా ఇళయరాజా (కోకిల), ఉత్తమ గాయకుడిగా ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం (నారీనారీ నడుమ మురారి)లకు అవార్డులు లభించాయి

ఇలా చెబుతున్నాడు? అనుకున్నాడు సుందరంకు వెంటనే– అంతా అబద్ధం వీళ్ళ మాటలు నమ్మవద్దు గౌతమ్‌ప్రసాద్ వీళ్ళంతా నీచులు రాజేశ్వరి మంచిది నిప్పులాంటిది అని పెద్దగా అరవాలని పించింది అతనికి మాటలు బయటకి రాలేదు అయోమయంగా తోచింది

రాజేశ్వరి ఇరవై రోజుల క్రితం మరో చోటు నుంచి బదిలీ అయి ఆ ఆఫీసుకు వచ్చింది ఆమె అందమైనది ఎవరినయినా సులభంగా ఆకర్షించగలదు ఆమె ఆ ఆఫీసులో అడుగుపెట్టిన రోజు నుంచీ ప్రతి ఒక్కరూ (ఒకరిద్దరు ముసలివాళ్ళు కూడా) ఆమెకు వలలు విసిరారు కాని రాజేశ్వరిలో అలాంటి వికారాలు ఏమీ లేకపోవటం వల్ల ఎవ్వరి వలలోనూ ఇరుక్కోలేదు చాలా మంది ఆమె దగ్గర మరీ వెకిలిగా ప్రవర్తించారు వాళ్ళను తిట్లతో సత్కరించింది ఆమె ఆఫీసులో అందరూ ఒక అత్యవసర సమావేశం జరిపి ఆమె మంచిది కాదనే ప్రచారం చెయ్యాలనే గట్టి నిర్ణయానికి వచ్చారు

సుందరం చూస్తుండగానే గౌతమ్ ప్రసాద్ చిన్నబుచ్చుకున్న మొహంతో ఇంకేమీ మాట్లాడకుండా వెళ్ళిపోయాడు అతను వెళ్ళగానే అందరూ పెద్దగా నవ్వారు

వాళ్ళ నవ్వు చూస్తుంటే సుందరంకు వాళ్ళంటే అసహ్యం కలిగింది 'వెధవ మనుషులు అనుకున్నాడు

అతనికి ఆ క్షణంలో తన మిత్రుడు అనుకున్న హనుమంతరావు చెప్పిన మాటలు జ్ఞాపకానికి వచ్చాయి అతను సుహాసిని గురించి ఎందుకలా చెప్పాడో కూడా అర్థమయింది ఎంత అన్యాయం జరిగింది? సుహాసిని కూడా రాజేశ్వరి ఉన్న పరిస్థితిలోనే ఉండి ఉంటుంది అప్పట్లో తను ఇలా చెప్పే మనుషులు కూడా ఉంటారని వూహించలేకపోయాడు

సుందరం కనుల ముందు మంచు తెరలు తొలగాయి అతనికి మనసు నిలువలేదు వెంటనే సుహాసిని దగ్గరికి పరుగున వెళ్ళి ఆమెను చేసుకోవటం తనకు ఇష్టమేనని చెబుదామనుకున్నాడు కాని ఆమె ఆ సమయంలో ఆఫీసులో ఉంటుందనే

# మీకు తెలుసా?

## టెస్ట్ సెంచరీ చేసిన ప్రథమ భారతీయుడు

టెస్ట్ క్రికెట్‌లో సెంచరీ చేసిన తొలి భారతీయుడు లాలాఅమర్‌నాథ్. బొంబాయిలో 1933-34 లో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సీరిస్‌లో 118 పరుగులు చేశాడు.

## ఎక్కువ సమయంలో డబుల్ సెంచరీ

ఎక్కువ సమయంలో డబుల్ సెంచరీ చేసిన ఖ్యాతి ఎ.డి. గయక్వాడ్‌దే. 1983లో పాకిస్తాన్‌తో జరిగిన క్రికెట్ పోటీలో 652 నిముషాలలో 201 పరుగులు సాధించాడు.

## డబుల్ సెంచరీ చేసిన ప్రథముడు

క్రికెట్‌లో ప్రథమంగా డబుల్ సెంచరీ చేసిన ఘనత పోలీ ఉమ్రిగర్‌కు దక్కుతుంది. 1955లో హైదరాబాద్‌లో న్యూజిలాం



డ్‌తో జరిగిన టెస్ట్‌లో ఉమ్రిగర్ 233 పరుగులు చేశాడు.

## ఎక్కువ నాటౌట్లు

ఎక్కువ క్రికెట్ టెస్ట్ పోటీలలో నాటౌట్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచిపోయిన ఘనత బి.ఎస్. చంద్రశేఖర్‌కు దక్కుతుంది. అతను పాల్గొన్న 58 టెస్ట్‌లలో 39సార్లు నాటౌట్ బ్యాట్స్‌మెన్‌గా మిగిలిపోయాడు.

## ఎక్కువ సమయంలో సెంచరీ

సెంచరీ సాధించటానికి ఎక్కువ సమయాన్ని తీసుకున్న ఘనత దిలీప్ వెంగ్‌సర్కార్‌కు దక్కుతుంది. 1979లో పాకి



స్థానతో జరిగిన క్రికెట పోటీలో వెంగ్‌సర్కార్ 437 నిముషాలు ఆడి సెంచరీ సాధించాడు.

## తక్కువ బంతులలో సెంచరీ

క్రికెట్‌లో తక్కువ బంతులలో సెంచరీ సాధించిన ఘనత సునీల్ గవాస్కర్‌దే. 1983లో ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరిగిన రెండవ టెస్ట్‌లో గవాస్కర్ 94 బంతులలో సెంచరీ సాధించాడు.

## 50 పరుగులు

తక్కువ సమయంలో 50 పరుగులు (హాఫ్ సెంచరీ) సాధించిన ఘనత సలీమ్ దురానీకి దక్కుతుంది. 1964లో కాన్పూరులో ఇంగ్లండ్‌తో జరిగిన పోటీలో 29 నిముషాలలోనే దురానీ 50 పరుగులు సాధించాడు.

## డక్ అవుట్, సెంచరీ

క్రికెట్ టెస్ట్ చరిత్రలో డక్ అవుట్, సెంచరీ చేసిన క్రీడాకారుడు జి.ఆర్. విశ్వనాధ్. 1969-70లో కాన్పూరులో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్‌లో విశ్వనాధ్ 0,137 పరుగులు చేశాడు.

సేకరణ : తిలక్

---

## పెళ్ళిచూపులు

విషయం గుర్తుకు వచ్చింది. సాయంత్రం ఆఫీసు వదలగానే ఆమె ఇంటికి వెళ్ళాలనుకున్నాడు.

సాయంత్రం వరకూ అసహనంగా గడిపాడు.

చివరికి సాయంత్రమయింది. ఆఫీసు వదిలారు.

రివ్వున బయటికి వచ్చాడు సుందరం. అతనికి ఎంతో సంతోషంగా ఉంది. తన కలలు మళ్ళీ నిజం కాబోతున్నాయి. రిక్షాలో వెళితే ఆలస్యమవుతుందనుకున్నాడు. అందుకని ఆటో ఎక్కి సుహాసిని అడ్రెస్ చెప్పాడు.

పదినిమిషాలు గడిచాయి.

ఆటో సుహాసిని ఇంటిముందు ఆగింది. ఆ ఇంటి తలుపుల మీద అదురుతున్న గుండెతో టకటకా కొట్టాడు.

సుహాసిని తలుపు తెరిస్తే ఆమెకు ఏమని చెప్పాలి? ఎలా చెప్పాలి? సుందరంకు సిగ్గు అనిపించింది.

భళ్ళున తలుపులు తెరచుకున్నాయి.

ఎదురుగా– పాల నురుగులాంటి షిఫాన్ చీరలో బొమ్మలా నిలుచున్న సుహాసిని! ఎత్తయిన గుండె మీద వ్రేలాడుతున్న మంగళ సూత్రం!

సుందరంకు షాక్ కొట్టి నట్లనిపించింది.

సుహాసినికి పెళ్ళయిందా?!

ఆమె కూడా సుందరంను చూసి ఆశ్చర్యపోయింది. అతను ఎందుకు వచ్చింది అర్థం కాలేదు. ఏదో అడగబోయింది.

అప్పటికి సుందరం ఆ షాక్ నించి, తనను ఆవహించుకున్న నిరుత్సాహం నించీ బయటపడ్డాడు.

"సారీ!" అని తనలో తనే గొణుక్కుంటూ గుమ్మం దిగి గబగబా రోడ్డు మీదికి తడబడే అడుగులతో వెళ్ళిపోయాడు.

అతని ప్రవర్తన వింతగా అనిపించి అతన్నే చూస్తూ గుమ్మం దగ్గర బొమ్మలాగా నిలబడిపోయింది, పెళ్ళయిన సుహాసిని. ○